## పత్ర సమర్పకులకు సూచనలు :

1. పత్రాలు నాలుగు **A4** పేజీలకు మించరాదు. పత్రానికి తొలిపుటలో శీర్షికకు దిగువన కుడివైపున రచయిత పేరు, హోదా, చిరునామా ఉండాలి.
2. తెలుగులో డి.టి.పి. చేయించి (ఫాంట్ సైజు 14 ఉండునట్లు) పి.డి.ఎఫ్‌తో పాటు ఓపెన్ ఫైలు కూడా విధిగా పంపవలెను.
3. ఎంపిక అయిన వ్యాసాలు ISBNతో ప్రచురింపబడతాయి. ISBN సంకలనంలో ప్రచురణకు రిజిస్ట్రేషన్ రుసుముతోపాటు రూ. 300/- లు అదనంగా చెల్లించవలసి ఉంటుంది.
4. ఆన్‌లైన్‌లో గోష్ఠి పత్రాలు పంపించవలసిన చివరితేది 06-12-2017.

### రిజిస్ట్రేషన్ రుసుము :

**అధ్యాపకులకు, సాహితీ ప్రియులకు రు. 300/- లు**

**పరిశోధక విద్యార్థులకు రు. 200/- లు**

**ముఖ్య గమనిక :** గోష్ఠి పత్రాలను పిడిఎఫ్‌తోపాటు ఓపెన్ ఫైల్‌ను కూడా విధిగా పంపగలరు.

kbntelugu@gmail.com కు మీపేరు, పూర్తి చిరునామాను చరవాణి సంఖ్యను (మొబైల్ నెం.) గోష్ఠి పత్రంలో తప్పనిసరిగా పొందుపరచి పంపించవలెను.

సెమినార్ రోజున కూడా పత్ర సమర్పకులు స్వయంగా వచ్చి పత్రాలను అందచేసి జాతీయ సదస్సులో పాల్గొనవచ్చును. సదస్సుకు హాజరైనవారికి, పత్ర సమర్పణ చేసిన వారికి మాత్రమే ధృవీకరణ పత్రము (సర్టిఫికెట్) ఇవ్వబడును.

**భోజన ఏర్పాట్లు కలవు.**

**టి.ఏ., డి.ఏ.లు ఇవ్వబడవు.**

***సంప్రదించవలసిన నెంబర్లు :***

**7893789981, 9949554030, 9849556162**

### నమూనా దరఖాస్తు

| | |
|---|---|
| పేరు | : |
| హోదా | : |
| తరగతి (విద్యార్థులైనచో) | : |
| కళాశాల / విశ్వవిద్యాలయం | : |
| చిరునామా | : |
| చరవాణి సంఖ్య | : |
| ఈ-మెయిల్ | : |
| గోష్ఠి పత్ర శీర్షిక | : |

సంతకం.

## ప్రధాన సంయోజకులు

1. **శ్రీ ఉప్పల సాంబశివరావు**
   కళాశాల కమిటీ అధ్యక్షులు
2. **శ్రీ ఎస్.వి.ఎస్.ఎం. రజిత్‌కుమార్**
   కళాశాల కమిటీ కార్యదర్శి & కరస్పాండెంట్

### ముఖ్య సంచాలకులు

**డా॥ వి. నారాయణరావు**
ప్రిన్సిపాల్, కాకరపర్తి భావనారాయణ కళాశాల

### ఉపసంచాలకులు :

**శ్రీ జె. పాండురంగారావు**
ఎకడమిక్ & ప్లానింగ్ డైరెక్టర్

### సదస్సు కన్వీనర్ :

**డా॥ జె.వి. చలపతిరావు**
తెలుగు విభాగాధిపతి సెల్ : 9849556162

### సదస్సు కో-కన్వీనర్ :

**డా॥ జి. నాగరాజు**
తెలుగు అధ్యాపకులు, సెల్ : 9949554030

### సలహా మండలి :

**డా॥ వి. సుభాషిణి**, జువాలజీ శాఖాధిపతి & IQAC - Convenor
**శ్రీ ఇ. వరప్రసాద్**, ఆంగ్ల శాఖాధిపతి
**శ్రీ పి. ఎల్. రమేష్**, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్
**డా॥ బెజవాడ రామయ్య**, వాణిజ్యశాస్త్ర శాఖాధిపతి
**శ్రీ టి.డి. జాన్సన్**, కంప్యూటర్స్ శాఖాధిపతి
**డా॥ ఎం. సాంబశివరావు**, క్రీడావిభాగాధిపతి

### కార్యవర్గసభ్యులు :

**శ్రీ ఆర్. జితేంద్రకుమార్**
అధ్యాపకులు, తెలుగు విభాగము, సెల్ : 7893789981

**శ్రీ పి. దేవరాజ్‌కుమార్**, హిందీ శాఖాధిపతి
**శ్రీమతి ఎం. జానకి**, అధ్యాపకులు, హిందీ విభాగము
**శ్రీ టి. విజయబాబు**, అధ్యాపకులు, కామర్స్ విభాగము
**శ్రీ ఎన్. సాంబశివరావు**, HVPE అధ్యాపకులు
**శ్రీ ఎస్. వాసు**, అధ్యాపకులు, కంప్యూటర్స్ విభాగము

# కాకరపర్తి భావనారాయణ కళాశాల

(స్వయం ప్రతిపత్తి)

*(Sponsored by S.K.P.V.V. Hindu High Schools Committee)*

ISO 9001:2008
CPE (UGC)

NAAC 'A' Grade
NIRF-92nd Rank

# ఆహ్వానము

**యు.జి.సి. వారి సహకారంతో**

**"ఆధునిక తెలుగు సాహిత్యంలో వచన కవిత్వం - సామాజిక వికాసము" అను అంశంపై**

**(కృష్ణా విశ్వ విద్యాలయం వారి సౌజన్యంతో)**

# జాతీయ సదస్సు

**16 డిశంబరు, 2017**

కార్యనిర్వహణ

## తెలుగు విభాగం

**కాకరపర్తి భావనారాయణ కళాశాల**

**విజయవాడ - 520001**

## మా కళాశాల చరిత్ర

1906వ సంవత్సరములో స్థాపించబడి 110 సంవత్సరాలకు పైగా ఘనచరిత్ర కలిగిన మా మాతృ సంస్థ అయిన ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్స్ కమిటీ మానస పుత్రిక, మా కాకరపర్తి భావనారాయణ కళాశాల (కె.బి.ఎన్. కాలేజి). పవిత్ర కృష్ణానదీ తీరంలో అమ్మలగన్న అమ్మ కనకదుర్గమ్మ పాదసన్నిధిలో 1965 సంవత్సరంలో ప్రారంభమై దినదినాభివృద్ధి చెందుతూ అనేక ఆధునిక కోర్సులతో పరిపూర్ణమైన వసతులతో, ISO గుర్తింపు, NAAC-A గ్రేడు, ప్రతిష్ఠాత్మకమైన C.P.E. అవార్డు, NIRF-92వ ర్యాంకు (జాతీయ స్థాయిలో) లాంటి పలు సువర్ణాక్షర ముద్రితమైన విజయాలను సాధించి, రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతలను కలిగివుండి, వేలాదిమంది విద్యార్థులను, ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతూ, విద్యార్థులకు ఉన్నత జీవనోపాధిని కల్పిస్తూ, వారిని ఉద్యోగస్తులుగా సమాజానికి సగర్వంగా అందిస్తున్న కళాశాల, మా కాకరపర్తి భావనారాయణ కళాశాల. ఈ కళాశాల యందలి తెలుగువిభాగము వారు నిర్వహిస్తున్న జాతీయ సదస్సునకు అధ్యాపకులు, సాహిత్యాభిలాషులు విచ్చేసి సదస్సును దిగ్విజయం చేయవలసినదిగా కోరుతూ మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాము.

### సదస్సు ప్రాంగణము :

**కె.బి.ఎన్. కళాశాల**

**వివేకానంద సెమినార్ హాల్**

**నిర్వహణ తేది : ది. 16-12-2017 (శనివారం)**

**సమయం : ఉ॥ 9-00 లకు**

**తెలుగు విభాగము - కె.బి.ఎన్. కళాశాల**

## ఆధునిక తెలుగు సాహిత్యంలో వచన కవిత్వం - సామాజిక వికాసము

నిరంతర కాలప్రవాహంలో తెలుగుభాషతోపాటు సాహిత్యంలోనూ పలుమార్పులు సంభవించినాయి. పద్య కవిత్వము నుండి తెలుగుసాహిత్యం శరవేగంగా వచన కవిత్వం వైపు అడుగులు వేయటానికి గల కారణము "ఆధునిక కవిత్వంలో వస్తువుతో పాటుగ, కవిత్వ ప్రయోజనం కూడా మార్పును పొందింది. తత్ఫలితంగా కవిత్వం సరికొత్త రూపాన్ని సంతరించుకున్నది." పద్య కవిత్వ సంప్రదాయము నుండి వచనపద్యముగా, వచనగేయముగా, వెలుగొందుతూ ఏ నిర్వచనానికీ కట్టుబడక కవితలో సారళ్యం, సూటియైన భావజాలం గల శబ్దాల కూర్పు, తెలుగు నుడికారపు సొంపులు, తగు మాత్రపు రసపోషణతో "ప్రజాస్వామ్య యుగ కవితా వాహికగా" ఒక ఉద్యమంలా వచనకవిత్వం వ్యాపించింది, వ్యాపిస్తోంది.

**ఒక్క పుటలో ముద్రితమైన** Verse **లో** Universe**ను ప్రతిబింబించేదే వచనకవిత్వం** అన్న కవి సోమసుందర్ మాటలు చిరస్మరణీయము.

**"వచన కవిత్వానికి వ్యాకరణం ప్రజలు, నిఘంటువులు ప్రజలు, అలంకారాలు ప్రజలు"** అంటూ వచన కవిత్వ రూపాన్ని ఆవిష్కరించిన వచనకవితాచార్య కుందుర్తి మరియు ముద్దుకృష్ణ, శ్రీశ్రీ, పట్టాభి, తిలక్, కాళోజీ, దాశరథి, ఆరుద్ర, శేషేంద్ర, సి. నారాయణరెడ్డి ఇంకా ఎందరో మహాకవులు వచనకవిత్వాన అద్భుత రచనలు అందించారు. **కేవలం వచన కవితారచనలో (విశ్వంభర) సి.నా.రె. జ్ఞానపీఠ్ బహుమతి పొందటం తెలుగుజాతి గమనించదగిన, గర్వించదగిన అంశము.** విభిన్న కవితా ఉద్యమాలతో భిన్న వాదాలతో భాసిస్తూ వస్తువులో, అభివ్యక్తిలో, శిల్పంలో వినూత్న పోకడలు పోతూ నూతన ప్రక్రియలుగా మారి విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్న తెలుగు వచన కవిత్వ వైభవాన్ని సామాజిక ప్రయోజనాన్ని నేటి తరానికి సగర్వంగా పరిచయం చేయాలన్నదే ఈ జాతీయ సదస్సు ముఖ్యోద్దేశ్యము.

## సూచనామాత్రంగా కొన్ని పరిశోధనాంశాలు

1) ఆధునిక తెలుగుసాహిత్యాన - వచన కవితా వికాసము.
2) నేటి సమాజానికి వచన కవిత్వపు ఆవశ్యకత - సామాజిక ప్రయోజనము.
3) తెలుగు వచన కవిత్వాన నూతన ప్రక్రియలు.
4) తెలుగు పత్రికారంగము - వచన కవితా ప్రస్థానం.
5) భావ కవిత్వాన - వచన కవితా ధోరణి (భక్తి, ప్రకృతి, సంఘ సంస్కరణ, స్మృతి, ప్రణయ కవిత్వాది శాఖలు)
6) అభ్యుదయ, విప్లవ, దిగంబర, పైగంబర కవిత్వాలలో వచన కవితా ప్రభంజనము.
7) స్త్రీ వాద, దళితవాద, ముస్లింవాద కవిత్వాలలో వచన కవిత్వ దిశానిర్దేశనం.

## సదస్సులో పాల్గొంటున్న అతిథులు మరియు విద్యావేత్తలు

1. **డా॥ దీర్ఘాశి విజయభాస్కర్ గారు**
   సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము.
2. **ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్ గారు**
   తెలుగు శాఖాధిపతి, మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై.
3. **ఆచార్య గోగినేని యోగ ప్రభావతిదేవి గారు** బిఒఎస్-ఛైర్మన్
   తెలుగు & ప్రాచ్య భాషా విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
4. **ఆచార్య మేడిపల్లి రవికుమార్ గారు**
   తెలుగు శాఖాధిపతి, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.
5. **డా॥ అంగడాల రమణమూర్తి గారు**
   తెలుగు విభాగము, కృష్ణా విశ్వవిద్యాలయం